**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము – అమరావతి**

**గౌరవ న్యాయమూర్తి శ్రీమతి.లలిత కన్నెగంటి**

**నేర అర్జి సంఖ్య .3933/2021**

కొర్ర భాస్కరరావు .....అర్జీదారు

మరియు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం .... ప్రతివాది

**::ఉత్తర్వు:: తేది: 22.07.2021**

1. మాదకద్రవ్యాలు మరియు సైకోట్రోపిక్ సబ్ స్టాన్స్ చట్టం, 1985 లోని సెక్షన్20(b)(ii)(సి) అర్/డబ్ల్యు సెక్షన్ 8(సి) ("ఎన్.డి.పి.ఎస్. చట్టం" కోసం) ప్రకారం శిక్షర్హమైన నేరం, తూర్పు గోదావరి జిల్లా, మోతుగూడెం,ఠాణా లో రిజిస్టర్ అయిన నేర సంఖ్య. 38/2020 లో, అర్జిదారు/ఎ-2కి, రెగ్యులర్ బెయిల్ కోరుతూ క్రిమినల్ ప్రోసిజర్, 1973(సంక్షిప్తంగా' నేర విచారణ స్మృతి') సెక్షన్ 437 మరియు 439 కింద ఈ అర్జి దాఖలు చేయబడింది.

2. ప్రాసిక్యూషన్ కేసు ఏమిటంటే, గంజాయి అక్రమ రవాణా గురించి, సమాచారంతో, రక్షకబటులు చింతూరు మండలం, పొల్లూరు గ్రామ శివారులోని దారాలమ్మ ఆలయానికి తేది:03.09.2020 ఉదయం 11:00గంటలకు, చేరుకొని వాహన తనిఖీలు నిర్వహిస్తూ, డొంకరాయి నుండి లక్కవరం జంక్షన్ వైపు వెళుతుండగా, బొలెరో పిక్-అప్ వ్యాన్ రిజిస్ట్రేషన్ నంబర్ AP24TB1550ని కనుగొన్నారు. రక్షకబటులను చూడగానే, బొలెరో వ్యాన్ లోని వ్యక్తులు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా, రక్షకబటులు వారిని పట్టుకుని వెతకగా 300 కేజీల, గంజాయి దొరికింది. రక్షకబటులు ఆ 300 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, నేరమును నమోదు చేసి, అర్జిదారును అరెస్టు చేసి, అదే రోజు జ్యుడిష్యయల్ కస్టడికి తరలించారు.

3. శ్రీ. జి. వెంకట రెడ్డి, అర్జిదారుని తరపు న్యాయవాది మరియు ప్రతివాది – రాష్ట్రం తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు.

4. అర్జిదారు /ఎ-2 తరపు న్యాయవాది, అర్జిదారుని పై ఆరోపించబడిన నేరంతో ఎటువంటి సంబంధం లేదని మరియు వాస్తవానికి, అర్జిదారునికి మొదటి ముద్దాయిరూ. 15,000/-ఇచ్చి అతని వెంట వెలుతూ ఉన్నాడు. వెతికి మరియు స్వాధీనం చేస్తున్నప్పుడు, గెజిటెడ్ అధికారిగా వ్యవహరించిన వ్యక్తి, పశువుల వైద్యుడని మరియు పేర్కొన్న డాక్టర్, ఎస్.డి.పి.ఎస్. చట్టంలోని సెక్షన్ 42, 43మరియు 50 ప్రకారం గెజిటెడ్ అధికారిగా వ్యవహరించడానికి, సమర్ధుడైన వ్యక్తి కాదు, విచారణ మొత్తం పూర్తయిందని మరియు అర్జిదారు తేది:03.09.2020నుండి జైలులో ఉన్నాడని వాదించినారు.

5. మరోవైపు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఛార్జ్ షీట్ ను తేది:13.10.2020న దాఖాలు చేసినట్లు విన్నవించినారు .

6. మొత్తం దర్యాప్తు పూర్తయి, ఛార్జ్ షీట్ దాఖలు చేయబడి మరియు,తేది:03.09.2020 నుండి అర్జిదారు జైలులో, ఉన్నాడని వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుని, ఈ న్యాయస్థానం అర్జిదారునికి కొన్ని షరతులపై బెయిల్ మంజూరు చేయడం సముచితంగా భావించింది.

7. దీని ప్రకారం, అర్జిదారున్ని విడుదల చేయడానికి గాను రూ.2,00,000/- (రూ. రెండు లక్షలు మాత్రమే)ల సొంత పూచి కత్తుపై, ఒక్కొక్కరు ఒకే మొత్తూనికి ఇద్దరు పుచీకత్తుతో రంపచోడవరంలోని అదనపు న్యాయమూర్తి, సంతృప్తి చెందేలా, స్వీయ బంధం అమలు చేయవలెను. అలా విడుదలైన తర్వాత అర్జిదారు విచారణ పూర్తయ్యే వరకు తప్పని సరిగా నెలకొకసారి తూర్పుగోదావరి జిల్లా, మోతుగూడేం ఠాణా, ఠాణా అధికారి ఎదుట హాజరుకావాలి.

8. గత రెండు నెలల నుండి క్రిమినల్ రోస్టర్ ను కలిగి ఉన్న ఈ న్యాయస్థానం రిజిస్ట్రీ ఉత్తమ ప్రయత్నాలు చేసినప్పటికి, ఉత్తరువు ధృవీకరించబడిన నకలును జారి చేయడంలో గణనీయమైన జాప్యం జరుగుతోందని గమనించింది. ఈ న్యాయస్థానములో పెద్ద సంఖ్యలో కేసులు విచారణలో ఉన్నందున, సిబ్బంది కొరత కారణంగా, తక్కువ వ్యవధిలో ఉత్తరువు నకలు జారీ చేయడం కష్టమని ఈ న్యాయస్థానము గుర్తించింది. నిందితులు 60, 90 మరియు 180 రోజులకు పైగా జైలులో ఉన్నందున, చట్టబద్ధమైన బెయిల్ కు అర్హులైన కేసుల్లో, డిఫాల్ట్ ఉత్తరువు మంజూరు చేయబడినప్పుడు, వారిని విడుదల చేయడంలో గణనీయమైన జాప్యం జరుగుతోందని న్యాయస్థానం దృష్టికి తిసుకువచ్చారు. ఉత్తరువు నకలు సమయానికి అందడం లేదు అని, అందువల్ల, ఈ ఉత్తర్వు ట్రయల్ ఖైదీలు/నిందితుల దుస్థితిని పరిష్కరించడానికి ప్రత్యామ్నాయ యంత్రాంగాన్ని రూపొందించాలని ఈ న్యాయస్థానము భావిస్తోంది. తాజాగా, గౌరవనీయులైన అత్యున్నత న్యాయస్థానం కూడా ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించింది.

9. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత స్వేచ్చను రక్షించడం, ఈ న్యాయస్థానం యొక్క రాజ్యాంగ విధి. మన న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ నిందితుల హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21చట్టం ద్వారా ఏర్పాటు చేయబడిన విధానాన్ని ఖచ్చితంగా పాటించిన తర్వాత మాత్రమే నిందితుడి వ్యక్తిగత స్వేచ్చను తగ్గించవచ్చని ఆదేశించింది. నేర విచారణ స్మృతి లోని 438మరియు 439 సెక్షన్లు, నిందితుడి వ్యక్తిగత స్వేచ్చను ఏకపక్షంగా హరించకుండా చూస్తాయి. వేగవంతమైన తీర్పు ప్రక్రియ అనేది న్యాయాన్ని పొందే సారాంశాన్ని కలిగి ఉన్న ప్రధాన అంశాలలో ఒకటి, మరియు, అది లేకుండా, రాజ్యాంగ విలువగా న్యాయాన్ని పొందడం కేవలం భ్రమ మాత్రమే అని గౌరవనీయ దేశ అత్యున్నత న్యాయస్థానం వివిద కేసులలో పేర్కొంది. ఈ హక్కును తిరస్కరించడం న్యాయవ్యవస్థ పై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఒక నిందితుడు

తన బెయిల్ దరఖాస్తును న్యాయస్థానం సరైన సమయంలో విచారించే హక్కును రాజ్యాంగ స్వేచ్ఛగా పొందుపరచడం కూడా స్థిరపడిన చట్టం. అదే సమయంలో, ఉత్తరువు నకలుని సమయంలో అందించకుండా బెయిల్ దరఖాస్తును పరిష్కరించడం వల్ల నిందితుడికి మెరుగైన స్థానం లభించదు. బెయిల్ పొందేందుకు నిందితుడికి తిరుగులేని ప్రాధమిక హక్కు ఉందని నొక్కి చెప్పడం మాత్రమే కాదు, ఉత్తరువు నకలును అందిచెట్టు చూడాలి.

10. న్యాయస్థానాలు ఈ సమస్యలను పరిష్కరించాల్సిన సమయం ఇది. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఒక విధానాన్ని అమలు చేసింది, దీని ద్వారా సంబంధిత కోర్ట్ మాస్టర్లు రోజువారీ విచారణలు/ ఆదేశాలు/తీర్పులను అదే రోజు అప్ లోడ్ చేస్తున్నారు. కింది మార్గదర్శకాలను జారీ చేయడం సముచితమని ఈ న్యాయస్థానం భావించింది.

(ఎ) వాదిప్రతివాదులు /న్యాయవాదులు కేసు స్థితి సమాచారంలో అందుబాటులో ఉన్న కేసు వివరాలతో పాటు ఉన్నత న్యాయస్థానము వెబ్ సైట్ నుండి ఉత్తరువు నకలును దిగిమతి చేసుకోవాలి.

(బి) పుచీకత్తులను సమకూర్చడం కోసం నిందితుడి తరపున మెమోను దాఖలు చేస్తున్నప్పుడు, న్యాయవాది అతను/ఆమె ఉన్నత న్యాయస్థానము వెబ్ సైట్ నుండి ఉత్తర్వు నకలుని దిగుమతి చేసినట్లు మెమోలో పేర్కొనాలి. సంబంధిత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/న్యాయస్థానం ముఖ్య పరిపాలనా అధికారి ఉన్నత న్యాయస్థానము వెబ్ స్తేట్ నుండి ఉత్తరువును ధృవీకరించాలి మరియు ఆ తర్వాత దానిని న్యాయస్థానం ముందు ఉంచాలి.

(సి) పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూడా ఈ విషయంలో అవసరమైన సూచనలను పొందాలి మరియు న్యాయస్థానముకు సహాయం చేయాలి.

(డి) ప్రిసైడింగ్ అధికారి అదే రోజున దానిని పరిష్కరించి, విడుదల ఉత్తరువును సంబంధిత జైలు అధికారులకు ఇమెయిల్ లేదా మరేదైనా ఎలక్ట్రానిక్ మాధ్యం ద్వారా వెంటనే పంపాలి.

(ఇ) ముందస్తు బెయిల్ కేసుల్లో, నకలు యొక్క ప్రమాణికతను ధృవీకరించే బాధ్యత సంబంధిత ఠాణా అధికారి పై ఉంటుంది మరియు అవసరమైతే, అతను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం నుండి అవసరమైన సూచనలను పొందాలి మరియు అదే రోజున ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి చట్టం.

(ఎఫ్) రిజిస్ట్రార్ (జుడీషియల్) ఈ ఉత్తర్వు నకలుని

(1) హోం వ్యవహారాల ప్రిన్సిపల్ సెక్కటరీ, ఆంధ్రప్రదేశ్ కి తేలియజేయాలి;

(2) డైరెక్టర్ జనరల్ ఆఫి పోలీస్, ఆంధ్రప్రదేశ్;

(3) డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, పోలీసు అధికారులు /స్టేషన్ హౌస్ ఆఫిసర్లు/పబ్లిక్

ప్రాసిక్యూటర్ లకు అవగాహన కల్పిస్తారు మరయు ఈ ఉత్తర్వు అమలును నిర్ధారించాలి.

(జి) రిజిస్ట్రార్ (జ్యుడిషియల్) ఈ ఉత్తర్వు నకలుని రాష్ట్రంలోని ప్రధాన జిల్లా న్యాయమూర్తులందరికి తెలియజేస్తారు, వారు ప్రిసైడింగ్ అధికారులందరికి అవగాహన కల్పిస్తారు మరియు ఈ ఉత్తర్వు అమలును నిర్ధారిస్తారు.

(హెచ్) రిజిస్ట్రార్ (జ్యుడిషియల్) ఈ ఉత్తర్వు నకలుని రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్ లకు, ప్రధాన జిల్లా న్యాయమూర్తుల ద్వారా పంపిణీ చేయవలసిందిగా ఆదేశించబడింది, తద్వారా వారు తమ కక్షిదారుల కారణాన్ని సమర్థవంతంగా పరిష్కరించగలరు.

(ఐ ) రిజిస్ట్రార్ (జ్యుడిషియల్)కూడా దీనికి సంబంధించి ఒక ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేస్తారు మరియు అదే ఉన్నత న్యాయస్థానము వెబ్ సైటలో ప్రదర్శించబడుతుంది.

11. ఈ ఉత్తర్వు తేది:26.07.2021 నుండి అమల్లోకి వస్తుంది.

12. రాష్ట్రంలోని న్యాయ అధికారులు ఈ న్యాయస్థాన ఆదేశాలను అమలు చేయడంలో ఏవైనా సమస్యలు/అవాంతరాలు ఉంటె, రిజిస్ట్రార్ (జ్యుడిషియల్) దృష్టికి తీసుకురావాలి. ముందస్తు బెయిల్ ల విషయంలో, పోలీసు అధికారులు ఈ న్యాయస్థాన ఆదేశాలను అమలు చేయడంలో తమ ఇబ్బందులను పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఉన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకురావాలి మరియు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ న్యాయస్థానం ముందు వాటిని ఉంచాలి.

13. దీనికి సంబంధించి తదుపరి ఆదేశాలు లేదా తగిన నియమాలు రూపొందించబడే వరకు ఈ ఆదేశాలు అమలులో ఉంటాయి. ప్రభావితంగా అమలు చేయడానికి ఏదైనా స్పష్టత లేదా సవరణ అవసరమైతే, తదుపరి విచారణ తేదీలో వాటిని పరిశీలించడం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

14. అన్ని అసమానతలు ఉన్నప్పటికీ, లక్ష్యాన్ని సాధించడానికి నిశ్చయమైన ప్రయత్నాలు అవసరం. నిరంతర ఆలోచన మరియు పర్యవేక్షణ ద్వారా మార్గాలు కనుగొనవలసి ఉంటుంది. ఉత్తరువులు/తీర్పుల నకలును అందించడంతోపాటు సకాలంలో న్యాయం చేయడం ద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం అందరి బాధ్యత.